తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం వారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
22 నవంబర్2025
సంపుటి : 3
సంచిక : 93
పేజీలు : 8
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## భూములపై వాలిపోతున్న

# రేవంత్ ముఠా




- రాష్ట్రంలో భారీ భూకుంభకోణం
- నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమికి రెక్కలు
- నన్ను అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్‌కు లేదు
- ప్రజల నుంచి సేకరించిన భూమి ప్రైవేటుకు సంతర్పణ!
- బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక పాలసీ, కేటాయింపులు రద్దు
- రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పాలసీని ఉపసంహరించుకోవాలి
- లేకపోతే ప్రజల పక్షాన బీఆర్ఎస్ న్యాయపోరాటం చేస్తుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర హెచ్చరిక
- మీడియ సమావేశంలో కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,**తరంగాలు** : రాష్ట్రంలో భారీ భూకుంభకోణం జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఏకంగా నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమిని కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఠా కుట్ర చేస్తున్నదని ఆయన సంచలన ఆరోపణ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయిందని విమర్శించారు.తెలంగాణ భవన్‌లో కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోందని అన్నారు. ఎంతో విలువైన భూములపై రేవంత్ కుటుంబసభ్యుల కన్ను పడిందని ఆరోపించారు. బాలానగర్ పరిసరాల్లో సుమారు 9300 ఎకరాల భూకుంభకోణం జరుగుతోందని చెప్పారు. బాలానగర్, కాటేదాన్, జీడిమెట్లలో రేవంత్ తన వాళ్లకు భూములిచ్చారని విమర్శించారు. మొత్తం నాలుగు లక్షల కోట్ల కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. జపాన్‌లో ఉన్నప్పుడు కూడా ఆ భూమికి సంబంధించిన ఫైల్‌పై రేవంత్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రతి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తుందని,

మిగతా 2లో

## రైతుల ఆత్మహత్యపై స్పందించరేం

- ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు పరిష్కరించరా
- సిఎం రేవంత్ రెడ్డి తీరుపై హరీష్ రావు విమర్శలు



మిగతా 2లో

హైదరాబాద్,**తరంగాలు** ఒక్క రైతు కూడా భూ సమస్య వల్ల ఆత్మహత్య చేసుకోకూడదు. రైతుల భూమి హక్కులు 100 శాతం కాపాడతాం అని ఎన్నికల ప్రచారంలో అదరగొట్టిన రేవంత్ రెడ్డికి మీ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద జరుగుతున్న

## అబద్దాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

- గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలకు మేం దూరం
- ఉపాధి, ఉద్యోగాల కోసం పెట్టుబడుల వేట
- గతంలో ఇచ్చిన జీవోల ఆధారంగానే భూ కేటయింపులు
- ఎవ్వరికీ భూములు దోచిపెట్టే పరిస్థితి లేదు
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,**తరంగాలు**

పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెబుతున్నాని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం రేవంత్ నేతృత్వంలో పెట్టుబడుల కోసం, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని అన్నారు. అచిర కాలంలోనే తెలంగాణ అనేక విజయాలు సాధించిందని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన



మాట్లాడారు.'మా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్ ఆరోపణలు చేశారు. మొత్తం 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారు.

మిగతా 2లో



## 175 నియోజకవర్గాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

- ఫార్మర్ యాప్ తో రైతుకు చేరువగా సాంకేతికత
- రైతన్నా- మీకోసం కార్యక్రమంలో నేనూ పాల్గొంటా
- సాగుదారుకి వినియోగదారుకి లాభం కలిగేలా చర్యలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి,**తరంగాలు** రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న ఎంస్ఎంఈ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు ద్వారా రైతులకు అత్యధిక ప్రయోజనం కల్పించే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో వ్యవసాయ శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఆ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఆన్ లైన్ లో పాల్గొన్నారు, వ్యవసాయం, ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులు హాజరయ్యారు.

ఈ నెల 24 నుంచి 29 తేదీ వరకూ అలాగే డిసెంబరు 3 తేదీన నిర్వహించనున్న రైతన్నా – మీ కోసం కార్యక్రమంలో తానూ పాల్గొంటానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, అధికారులు హాజరు కావాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్ ఎస్ కే పరిధిలోని

మిగతా 2లో

## త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

- ఏటీసీలుగా 65 ఐటీఐ కళాశాలల మార్పు
- జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో డిప్యూటీ సీఎం



హైదరాబాద్,**తరంగాలు**

65 ఐటీఐ కళాశాలలను ఏటీసీలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ

వివరాలు 2లో



2లో

## బిఆర్ఎస్ హయాంలో ఫామ్‌హౌజ్ పాలన

పచ్చకామెర్లు సోకిన వ్యక్తి కెటిఆర్

ఘాటుగా విమర్శించిన ఎంపి చామల



2లో

## హైదరాబాద్ చేరుకునన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

స్వాగతం పలికిన గవర్నర్, సిఎం రేవంత్ రెడ్డి

## స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తువేళ

### తెలంగాణలో భారీగా ఐపిఎస్‌ల బదిలీ

### పలు జిల్లాలకు కొత్త ఎస్పీల నియామకం




హైదరాబాద్,**తరంగాలు**

తెలంగాణలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధంచేస్తున్న వేళ ప్రభుత్వం భారీ ఎత్తున పోలీస్ అధికారులను బదిలీ చేసింది. పలు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నోటిఫికేషన్ వస్తే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. దీంతో ముందుగానే ప్రభుత్వం ఐపిఎస్‌లను బదిలీ చేసినట్లు అర్థం అవుతోంది. ప్రస్తుతం ఉన్న వారిలో చాలామందిని బదిలీ చేసింది. ఈ క్రమంలో మొత్తం

మిగతా 2లో

## స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తువేళ

32 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ డీజీగా జయేంద్రసింగ్ చౌహాన్, సీఐడీ డీజీగా పరిమళ హన నూతన్ జాకబ్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన్ మైలబత్తుల, మహేశ్వరం జోన్ డీసీపీగా కే నారాయణ రెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పీవీ పద్మజలు నియమితులయ్యారు. ఇక నాగర్‌కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ప్రభాకర్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖిత, టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా గిరిధర్, వికారాబాద్ ఎస్పీగా స్నేహా మిశ్రా బదిలి అయ్యారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ్, ములుగు ఎస్పీగా కేకన్ సుధీర్ రామ్‌నాథ్, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సంకీర్త్, గవర్నర్ ఏడీసీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, పెద్దపల్లి డీసీపీగా రామ్ రెడ్డి, మల్కాజ్‌గిరి డీసీపీగా సీహెచ్ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్, భువనగిరి అడిషనల్ ఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, జగిత్యాల అడిషన్ ఎస్పీగా శేషాద్రిని రెడ్డి, ములుగు అడిషనల్ ఎస్పీగా శివం ఉపాధ్యాయ, ఆదిలాబాద్ అదనపు ఎస్పీగా మౌనిక, ఏటూరు నాగారం ఏఎస్పీగా మనన్ భట్, నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్, వేములవాడు ఏఎస్పీగా రుత్విక్ సాయి, సత్తుపల్లి ఏసీపీగా యాదవ్ వసుంధర, టీజీ ట్రాన్స్‌కో ఎస్పీగా శ్రీనివాస్, వనపర్తి ఎస్పీగా సునీత నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## హైదరాబాద్ చేరుకునన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

హైదరాబాద్,నవంబర్2ఒకరోజు పర్యటనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. ఐదరా బాద్ బేగంపేట విమానా శ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలి ముర్ముకు సిఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అలాగే రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యద‌ర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్, తదితరులు ఉన్నారు. తిరుపతి నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి తిరిగి శనివారం పుట్టపర్తి వెళ్లనున్నారు.

## త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ



సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జేఎన్‌టీయూ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని.. ఇది దేశానికి, ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజనీర్లను తయారు చేసే శక్తివంతమైన దేశ ఇంజిన్ అని ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబడని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు. ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మహోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.

## రైతుల ఆత్మహత్యపై స్పందించరేం

రైతు ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా అని మాజీ మంత్రి హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అధికారం లోకి వస్తే 3 నెలల్లో భూమి సమస్యలు పరిష్కరిస్తాం అన్న హామీ ఏమైంది రేవంత్ రెడ్డి అని నిలదీశారు. భూముల రికార్డులు సరిచేస్తాం, రైతుల హక్కులు కాపాడతాం అని చెప్పి మీరు రెండేళ్లుగా కుంటి సాకులు చెబుతూ రిజిస్ట్రేషన్లు చేయకుండా రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. రైతు భూమి మీద ఆ రైతుకే హక్కు లేకుండా చేస్తున్న దుర్మార్గ ప్రభుత్వం మీది. ఇది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం. ఆపదకో, అవసరానికో ఉన్న భూములు అమ్ముకోలేక.. అధిక వడ్డీకి రుణాలు తీసుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.ప్రజా పాలన దరఖాస్తులు ఏమయ్యాయి? రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని అన్నారు.తరబడి రెవెన్యూ ఆఫీసులు,కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా రైతులు, ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారమవడం లేదు. ఇప్పటికే మీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల 700 పైగా అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు.

# మూడేళ్లల్లో 17 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం

(మొదటి పేజి (తరువాయి)




భూములపై వాలిపోతున్న రేవంత్ ముఠా

తన సన్నిహిత రాజకీయ మధ్యవర్తులు, బంధువులు, తన అనుకూల రియల్ ఎస్టేట్ గ్రూపులకు అత్యంత విలువైన 9,292 ఎకరాల ప్రభుత్వ భూములను అప్పనంగా అప్పగించేందుకు ముఖ్యమంత్రి ప్లాన్ చేస్తున్నారని విమర్శించారు. హెచ్‌ఐఎల్‌టీపీ పాలసీ ఆమోదం పొందడానికి ముందే భూముల డీల్స్ కుదిరాయని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి అవినీతికి సంబంధించిన 9 వేల ఎకరాల భూ స్కాంలో పారిశ్రామికవేత్తలు పాలుపంచుకుంటే తమ ప్రభుత్వం వచ్చాక, కేటాయింపులను రద్దు చేస్తామని హెచ్చరించారు. పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణ ముసుగులో రేవంత్‌రెడ్డి తలపెట్టిన ఈ కుంభకోణం విషయంలో బీజేపీ నేతలు స్పందించాలని డిమాండ్ చేశారు. పాలసీ రద్దు కోసం తాము ప్రజల తరపున పోరాటాలు చేస్తామని చెప్పారు. గతంలో హెచ్‌సీయూ భూములను అమ్మాలని చూస్తే విద్యార్థులతో కలిసి బీఆర్‌ఎస్ పార్టీ పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హైదరాబాద్‌లో అతిపెద్ద భూకుంభకోణానికి తెరలేపిందని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ హయాంలో 2022లో భూముల రెగ్యులేషన్ కోసం చట్టం తీసుకొచ్చామని, భూములకు వంద శాతం ఫీజులు చెల్లించేలా నిబంధన చేర్చామని కేటీఆర్ తెలిపారు. భూములు వేరేవాళ్లకు అమ్ముకుంటే రెండు వందల శాతం చెల్లించాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు పట్టించుకోకుండానే భూ కేటాయింపులు చేసిందని విమర్శించారు. 30 శాతం చెల్లిస్తే రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులు ఇచ్చారని ఆరోపించారు. ఇకపోతే రేవంత్ రెడ్డి నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయరు. ఈ ఫార్ములా రేస్ కేసులో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. ఏ తప్పు చేయలేదు.. లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కడియం శ్రీహరిని కాపాడేందుకు దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే ప్రభుత్వం పరువు పోతుందని ముందుగానే ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా జీహెచ్‌ఎంసీ ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఉప ఎన్నికలు వస్తాయి అని




కేటీఆర్ పేర్కొన్నారు.

## 175 నియోజకవర్గాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

ప్రతీ రైతు ఇంటికీ ముఖ్యమంత్రి లేఖను అందించటంతో పాటు నిర్దేశించిన పంచ సూత్రాలను కూడా వివరించి చెప్పాలని సీఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా కల్చర్ లో అత్యుత్తమ సాగు విధానాలు పాటించేలా చైతన్యం కలిగించాలని నిర్దేశించారు. నీటి భద్రత లో భాగంగా భూగర్భజలాలు, రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటి నిల్వల వివరాలతో పాటు సమర్థ నీటి నిర్వహణ వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలన్నారు. డిమాండ్ డ్రివెన్ అగ్రికల్చర్ లో భాగంగా వాణిజ్య, అంతర ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి సేద్యం గురించి చెప్పాలన్నారు. అగ్రిటెక్ లో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ వినియోగం, శాటిలైట్ టెక్నాలజీ లాంటి అంశాలు ఉండాలని సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో భాగంగా వాల్యూ అడిషన్, ఎఫ్ పీఓలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ప్రొడెక్టు పర్ఫెక్షన్, ప్యాకింగ్ లాంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. మద్ధతు ధరలు, పీఎం కిసాన్, ఇన్ పుట్ సబ్సీడీ, రైతు బజార్లు మార్కెటింగ్ వివరాలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ తయారు చేసిన ఫార్మర్ యాప్ ను ప్రతీ రైతుకూ చేరువ చేయాలని సీఎం సూచించారు. యాప్ ద్వారా వ్యవసాయ భూమి, పంట సాగు వివరాలు, వాతావరణ సలహాలు, తెగుళ్లకు సంబంధించిన హెచ్చరికలు, మార్కెట్ ధరలు, భూసార పరీక్షలు, మార్కెట్ ఇంటెలిజెన్స్ లాంటి వివరాలను అందించాలన్నారు. రియల్ టైమ్ లో సమాచారం అందితేనే రైతులకు ప్రయోజనం ఉంటుందని సీఎం అన్నారు. క్షేత్రస్థాయిలో అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, అక్వా కల్చర్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో మంచి సేవలు అందిస్తున్నారని సీఎం కొనియాడారు. రైతన్నా- మీకోసం కార్యక్రమాన్ని రైతుల వద్దకు తీసుకెళ్లటంలో వారంతా ముఖ్యపాత్ర పోషించాలని అన్నారు.

అరటికి మార్కెటింగ్ కల్పించండి:

అరటి ధర పడిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. అనంతపురం, కడప, నంద్యాల జిల్లాల్లో 40 వేల హెక్టార్లలో అరటి సాగు అయ్యిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా లాంటి రాష్ట్రాల్లో ఉత్పత్తి గణనీయంగా పెరగటం, వర్షాల కారణంగా ఎగుమతి వెరైటీ దెబ్బతినటంతో ధరలు పడిపోయాయని తెలిపారు. దీనిపై స్పందించిన అరటి రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలని ఆదేశించారు. అలాగే మార్కెటింగ్ కల్పించాలని సూచించారు. పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యాన ఉత్పత్తులను జల రవాణా, రైలు రవాణాతో పాటు అవసరమైతే ఎయిర్ కార్గో ద్వారా రవాణా చేసేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల పై కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అబద్ధాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోంది. 2023లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడు జీవోలు ఇచ్చింది. ఆ జీవో ప్రకారం హైదరాబాద్‌లోని భూములను ట్రాన్స్‌ఫర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ భూమి అమ్ముకున్నట్టు కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్ లీజ్‌కు తేడా లేకుండా మాట్లాడారు. 2023లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన జీవో ప్రకారమే భూములు ఇస్తున్నాం. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో చాలా భూములు బదిలీ చేశారు. పరిశ్రమలకు ఉపయోగపడాలని గ్రిడ్ పాలసీ తీసుకున్నారని అనుకున్నాం. పారిశ్రామిక వేత్తలను ఇబ్బంది పెట్టకూడదు. పెట్టుబడులు రావాలని రాయితీలతో కూడినపాలసీలు తీసుకుంటాం. కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారు. పెట్టుబడులు రావాలి, ఉపాధి పెంచాలి అనేది మా లక్ష్యం. ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉన్నవారు పాలసీ ద్వారా అవకాశం ఉంటే దరఖాస్తు చేసుకుంటారని అన్నారు. భారత రాష్ట్ర సమితి నేతలు అభూత కల్పనలతో రాష్ట్ర ప్రజలకు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. పెట్టుబడులు రాకూడదు, రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు అనేది కేటీఆర్ ఆలోచన. ఆధారాలు ఉంటేనే మాట్లాడాలి. కేటీఆర్ కొంత మంది పేర్లు చెప్పారు.. వారు ప్రభుత్వంలో లేరు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా అబద్ధాల ప్రచారం మానుకోవాలన్నారు.

## దుయాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా భయాందోళనకర వాతావరణం నెలకొంది. పైలట్ ప్రమాదం నుంచి బయటపడ్డాడా..? లేదా..? అన్నది స్పష్టంగా తెలియలేదు. కానీ, ప్రమాద తీవ్రతను చూస్తుంటే పైలట్ బతికే ఛాన్స్ లేదనే తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కూడా ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాగా, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ యుద్ధ విమానాన్ని బెంగళూరులోని హిందూస్తాన్ ఎరోనాటికల్ లిమిటెడ్ తయారు చేసింది.

## బిఆర్ఎస్ హయాంలో ఫామ్‌హౌజ్ పాలన



హైదరాబాద్,నవంబర్21పచ్చ కామెర్లు వచ్చిన వారికి లోకం అంతా పచ్చగానే కనపడుతోందని.. కేటీఆర్‌కి కూడా అలాగే ఉందని మాజీ మంత్రి కేటీఆర్ కి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో ఫాం హౌస్ పాలన తప్పా.. ప్రజాపాలన ఎక్కడా చేయలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వంలో కేబినెట్‌లో అన్ని నిర్ణయాలు జరుగుతాయని కేటీఆర్ గతంలో ఒప్పుకున్నారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబాన్ని విమర్శించడమే కేటీఆర్ పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. రేవంత్‌రెడ్డి కుటుంబంలో ఎంతమంది తమ ప్రభుత్వంలో ఉన్నారో కేటీఆర్ చెప్పాలని సవాల్ విసిరారు. కేటీఆర్ లాగా ఇంట్లో ఉన్నోళ్లందరికీ రాజకీయ పదవులను తమ ప్రభుత్వంలో ఇవ్వలేదని స్పష్టం చేశారు. కేటీఆర్ పదేళ్లు ఏం చేశారని, తెలంగాణకు తీసుకువచ్చిన పెట్టుబడులు ఏమయ్యాయని ప్రశ్నల వర్షం కురిపించారు. కేటీఆర్ అండ్ కో తెలంగాణకు మంచి చేయరని... తాము చేస్తుంటే అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. వ్యాపారవేత్తలను కేటీఆర్ బెదిరించారని ఆరోపించారు.

# సిఎస్ విజయానంద్‌కు మూడు నెలల పొడిగింపు

అమరావతి,నవంబర్21 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సర్వీసును పొడిగించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. ఈ నెలాఖరుతో ముగియనున్న సీఎస్ కె. విజయానంద్ సర్వీసును మరో 3 నెలల పాటు పొడిగించాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. మూడు నెలల సర్వీసు పొడిగింపుతో వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సీఎస్‌గా కొనసాగనున్నారు విజయానంద్.ద

మూడునెలల తర్వాత స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్‌కు సీఎస్‌గా అవకాశం కల్పించనున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. 2026 మేతో ముగియనుంది సాయి ప్రసాద్ పదవీ కాలం. ఆ తర్వాత కూడా సీఎస్‌గా సాయి ప్రసాద్‌ను కొనసాగించ నుంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ మేరకు ఇరువురు అధికారులకు ప్రభుత్వ పెద్దల నుంచి సమాచారం అందినట్లు వార్తలు వస్తున్నాయి.



# బడి బయటి పిల్లల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**సీఆర్పీలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి సర్వే చేయాలి**

**6 నుంచి 19 సంవత్సరాల లోపు బడిబయటి పిల్లల వివరాలను ప్రబంధ పోర్టల్ లో నమోదు చేయాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**







వరంగల్ ప్రతినిధి,21 నవంబర్, తరంగాలు: జిల్లాలో ఈనెల 20 నుంచి నిర్వహిస్తున్న బడి బయటి పిల్లల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లో విద్యాశాఖ వారిచే బడి బయట విద్యార్థులు సంబంధించి సర్వే నిర్వహణపై సంబంధిత అధికారులతో జరిగిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, సీఆర్పీలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి సర్వే చేయాలని, 6 నుంచి 14, 15 నుంచి 19 సంవత్సరాల లోపు బడిబయటి పిల్లల వివరాలను ప్రబంధ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. మధ్యలో మానేయడం, దానికి గల కారణాలు తెలుసుకొని విద్యార్థులను దగ్గరలో వున్న పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఇటుక బట్టీలు వద్ద, టెక్స్టైల్ పార్కులో పనిచేసే కుటుంబాల యొక్క పిల్లలకు పని ప్రదేశం వద్ద పాఠశాలలు ఏర్పాటు చేసి బోధించే బాధ్యత మండల విద్యాశాఖ అధికారులదని అన్నారు. సర్వే పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లపై ఉందని దీనిలో ఏమాత్రం అలసత్వం వహిస్తే విద్యార్థులకు నష్టం జరుగుతుందని అన్నారు. సర్వేలో భాగంగా బడిలో ప్రవేశం పొందని, బడి మానేసిన వారు, లాంగ్ ఆబ్సెంటీస్, మైగ్రేషన్ పొందిన వారిని గుర్తించాలని అన్నారు. పోలీస్, కార్మిక శాఖల అధికారులు, బాల కార్మికులకు గుర్తించి వారికి ఆధార్ కార్డులు ఇప్పించి వాటి ద్వారా వారిని రెగ్యులర్ పాఠశాలలో ప్రవేశం కల్పించాలని అన్నారు. సర్వే ద్వారా గుర్తించిన బడి బయటి పిల్లల సర్వే రిపోర్టును ప్రబంద్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. 6 నుండి 14 సంవత్సరములు కలిగిన బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలతో అన్ని గ్రామాలలో నవంబర్ 20 నుండి డిసెంబర్ 31 వరకు బడి బయటి పిల్లల కొరకు సర్వే నిర్వహించబడుతుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి డబ్ల్యూ ఓ రాజమణి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు,
కార్మిక శాఖ , పోలీసు శాఖ అధికారులు, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజంత్ తేజ, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, పరీక్షల నిర్వహణ అధికారి కృష్ణమూర్తి, మండల విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, కస్తూరిబా గాంధీ పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు ఎంఐఎస్ కోఆర్డినేటర్స్, కంప్యూటర్ ఆపరేటర్లు, సిఆర్పిలు విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక,మానసిక ఉల్లాసం

**తెలంగాణ రాష్ట్ర 11వ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**












హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 21,తరంగాలు : క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగ పడతాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు.హన్మకొండ కాకతీయ విశ్వవిద్యాలయం గ్రౌండ్ నందు వరంగల్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర 11వ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2025%-%26 (యూత్, జూనియర్ అండ్ సీనియర్ ం పురుషులు, మహిళలు) మూడు రోజులపాటు జరుగుతున్న ఈ పోటీలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి ప్రారంభించ-రు.తొలుత పూజా కార్యక్రమం నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు.అనంతరం బార్ బెల్ ను లేపుతూ క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక-మానసిక ఆరోగ్యం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల అభివృద్ధి కోసం అనేక ప్రోత్సాహక కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. వెయిట్ లిఫ్టింగ్ వంటి క్రీడల్లో మన ప్రాంతం నుంచి మరెక్కువ మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలంటే స్థానిక సంస్థలు, కోచ్‌లు, తల్లిదండ్రులు అందరూ సమిష్టిగా యువ ప్రతిభను ఆవిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడారంగంపై శ్రద్ధ వహించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి క్రీడా రంగానికి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాక, ఈ ఛాంపియన్షిప్‌లలో పాల్గొనే క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారు రాష్ట్రానికి, దేశానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు శృతిరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, వరంగల్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు కె.ఆర్ దివ్యజ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తో పాటు కార్పొరేటర్లు వరుణగంటి అరుణకుమారి, జన్ను శీభరాణి-అనిల్ కుమార్, తూర్పాటి సులోచన - సారయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, కొంక హరిబాబు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.







# కొమురయ్య భౌతిక దేహానికి బీఆర్ఎస్ నాయకుల నివాళి



వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 21,తరంగాలు :అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త భౌతిక దేహానికి మండల టీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు.వర్ధన్నపేట మండలం దమ్మనపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త మామిళ్ల కొమురయ్య
అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు మామిళ్ల కొమురయ్య భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు,మాజీ సర్పంచ్ మంగ తిరుపతి రెడ్డి,గ్రామ ఇన్చార్జిలు సిల్వర్ కుమార స్వామి, దుగ్యాల మాధవరావు, సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య,మాజీ సర్పంచ్ బలక్కల.రాజు,అంకేశ్వర శ్రవణ్,గడ్డం అశోక్,రాజశేఖర్,కొమురయ్యతదితరులు పాల్గొన్నారు.

# రాములు పార్థివ దేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి



వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 21,తరంగాలు :వృద్ధాప్యంతో మృతి చెందిన చెంగల రాములు పార్థివ దేహానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు.
వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన చెంగల కుమారస్వామి, రాజు తండ్రి రాములు వృద్ధాప్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. శుక్రవారం విషయం తెలుసుకున్న మండల అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,గుజ్జ రవీందర్ రెడ్డి, కట్రీ యాల టెంపుల్ చైర్మన్ కట్ట వెంకటయ్య మృతుని భౌతిక దేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**- మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్**

పర్వతగిరి, నవంబర్ 20(తరంగాలు): సబ్సిడీపై రైతులకు ప్రభుత్వం అందించే వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని పర్వతగిరి మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 2025-26 సంవత్సరానికి,పర్వతగిరి మండలానికి వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం కేటాయించిందని మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ అన్నారు. వ్యవసాయ పనిముట్లలో బ్యాటరీ స్ప్రేయర్లు జనరల్ వారికి 135, ఎస్సీ 33, ఎస్టీ 17, మొత్తం 185, పవర్ స్ప్రేయర్లు జనరల్ 29, ఎస్సీ 6, ఎస్టి 4, మొత్తం 39, పవర్ విడర్ జనరల్ ఒకటి, ఎస్సీ 1,మొత్తం 2, బ్రష్ కట్టర్స్ జనరల్ 2, ఎస్టీ 1, మొత్తం మూడు, పవర్ టిల్లర్స్ జనరల్ 1, ఎస్సీ 1, మొత్తం 2, గడ్డి కట్టు యంత్రాలు జనరల్ 1, ఎస్సీ 1 మొత్తం 2 మంజూరైనాయని, ఐదు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన చిన్న,సన్న కారు, మహిళా రైతులకు,ఎస్సీ,ఎస్టీ రైతులకు 50% సబ్సిడీ వర్తిస్తుందని,ఇతర రైతులకు 40% సబ్సిడీ ఇస్తారని తెలిపారు. ఆసక్తి గల రైతులు తమ పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డును జత చేసి నవంబర్ 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడ్డి చుట్టలు కట్టే యంత్రానికి దరఖాస్తు చేయదలచిన రైతులు, పై పత్రాలతో పాటు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ ను సైతం జత చేసి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు.

# తెలంగాణ ఆర్టిఐ కమిషనర్ ను కలిసిన నకరకంటి మోహన్ గౌడ్



హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 21,తరంగాలు :తెలంగాణ ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డిని వరంగల్ సేవ దళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పోలేపల్లి శంకర్ రెడ్డి,సయ్యద్ పాషా హనుమకొండ లోని హరిత హోటల్ లో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బోరెడ్డి అయోధ్య రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు.

# జిల్లాను ప్రగతి పథంలో నడపాలి

**మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్**

**దిశా సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

జిల్లాను ప్రగతి పథంలో నడపాలి

మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్

దిశా సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి, 21 నవంబర్, తరంగాలు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి.. జిల్లాను ప్రగతి పథంలో నడపాలని మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ బలరాం నాయక్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు. ముందుగా, ఇటివల డిల్లీ లో దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి- 2 లో వరంగల్ జిల్లా కు మొదటి స్థానం దక్కిన నేపథ్యం లో డిల్లీ లో నిర్వహించిన కార్యక్రమం లో అవార్డు తో పాటు రూ. కోటి దక్కించుకొని అవార్డు కేంద్ర మంత్రి సి. ఆర్. పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన విషయమై దిశ వేదికగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు లు శాలువలు కప్పి అభినందించారు. జిల్లాలో జల సంరక్షణ చర్యలను విజయవంతంగా చేపట్టి రాష్ట్రానికి ప్రతిష్ఠ తెచ్చారని ప్రశంసించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు గత జూన్ మాసంలో జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ దిశా సమీక్ష సమావేశంలో ప్రజాప్రతినిధులు నియోజక వర్గాల వారీగా గ్రామాలలోని వివిధ సమస్యలను మహబూబాబాద్ ఎంపీ సమక్షంలో పరిష్కరించిన అంశాలను క్లుప్తంగా తెలియజేశారు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులు సంబంధిత శాఖలు ఎలా ఖర్చు చేస్తున్నాయి.. అవి ప్రజలకు గ్రౌండింగ్ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. .

కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాబట్టుకొని ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్తామని అన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి పేద కుటుంబాలకు, గిరిజన కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షేమ పథకాలు చేరే విధంగా సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి అమలయ్యే విధంగా చూడాలని అన్నారు.

పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాల లోపం లేకుండా చూడాలని, ప్రభుత్వ హాస్టల్స్‌లో వేడి నీటి కోసం గీజర్లు లేని హాస్టల్స్ జాబితాను పంపితే, త్వరితగతిన వాటిని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం వద్ద ఖాళీగా ఉన్న భూములను కూరగాయల సాగుకు లీజు మీద ఇవ్వాలని సూచించారు. ఈ విధంగా పండించిన కూరగాయలను ప్రభుత్వ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన కార్యక్రమాలకు సరఫరా చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో మరింతమంది యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ 275వ ఆర్టికల్ కింద గిరిజన అభివృద్ధికి మరిన్ని నిధులు అందుబాటులో ఉన్నాయని, వరంగల్ జిల్లా పరిపాలన షెడ్యూల్డ్ ట్రైబ్ సంక్షేమానికి మంచి ప్రణాళికలు రూపొందించినందున, వాటిని కేంద్రానికి పంపించి ప్రత్యేక బడ్జెట్ మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి మహిళా %-% శిశు సంక్షేమశాఖకు కూడా ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. ఎంజిఎం ఆసుపత్రి అభివృద్ధి కమిటీని ఏర్పరిచి, సామాజిక సేవ దృక్పథం ఉన్న వ్యక్తులను కమిటీ మెంబర్లుగా ఎంపిక చేసి అందరికీ అందుబాటులోకి వైద్య సేవలు ఉండేలా షిఫ్ట్ ల వారీగా విధులు కేటాయించి క్షతగాత్రులకు తక్షణమే వైద్యం అందించాలని ఎంజిఎం సూపర్డెంట్ ఆదేశించారు. తెలంగాణలోనే కాదు, పొరుగు రాష్ట్రం ఛత్తీస్‌గఢ్ నుండి కూడా పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి చికిత్స పొందుతున్నందున వైద్యసేవలు మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ ు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చర్చించే దిశగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను విద్యాశాఖ పై ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి కృషిని కొనియాడారు. నరేంద్ర నగర్ స్కూల్లోని రూఫ్ గార్డెన్ ని ప్రశంసించారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా మహిళలు, రైతులు, ఆరోగ్యం, విద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో అక్షయ పాత్ర సేవలు విధ్యార్థులకు ఆరోగ్యవతమైన బోజనాన్ని అందిస్తున్నదని, ఆ సేవలు వరంగల్ అర్బన్ మునిసిపాయిటీ లోనే కాకుండా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14, 43 డివిజన్లలో అక్షయపాత్ర సేవలను విస్తరించాలని కోరారు. పిల్లలు చదువుతో పాటు స్పోర్ట్ లో పట్టు ఉండాలని , అందుకు గాను జిల్లాలో స్పోర్ట్ స్పెషల్ అధికారిని నియమించి మండలాల వారిగా మోనిటరింగ్ ఉండేలా చూడాలని వారు పేర్కొన్నారు ప్రతి మండలంలో క్రీడా సామగ్రి పంపిణీ మరియు పర్యవేక్షణ కోసం స్పోర్ట్స్ ఆఫీసర్లను నియమించడం తప్పనిసరి అని వారు పేర్కొన్నారు. పాఠశాల లో మౌలిక సదుపాయాల సమస్యలను కూడా తమ దృష్టికి తీసుకురావాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని, దానికి తగినట్లు గా ప్రభుత్వ పాటశాలలో పిల్లల హాజరు శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు హాస్టల్ విధ్యార్థులకు కిశోర రక్ష హెల్త్ కార్డు జారీలో మంచి ప్రయోజనాలు చేకూరుస్తుందని జిల్లా కలెక్టర్ ని అభినందించారు. ఈ కిశోర రక్షా హెల్త్ కార్డులు మిగతా స్కూల్స్ కి జారీ చేయాలని వారు పేర్కొన్నారు. కంప్యూటర్ ల్యాబ్స్ తో పాటు సిఎస్ఆర్ నిధులను కూడా సరిగా ఉపయోగించుకోవాలని సూచించారు రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. బస్తి దవాఖాన ఏర్పాటుకు











చర్యలు చేపట్టాలన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగాలని అధికారులను సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పనుల పురోగతిలో అధికారులంతా సమన్వయంతో పని చేస్తూ ప్రగతి పనులు వేగవంతం పూర్తి చేస్తామని అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మత్స్యకారుల, ముదిరాజ్ మహాసభల ఆవిర్భావ దినోత్సవం

**ముఖ్యఅతిథిగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్**

కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,నవంబర్.21, తరంగాలు:మత్స్యకారుల దినోత్సవం, మరియు ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉప్పరపల్లి గ్రామంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ముదిరాజ్ సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉప్పరపల్లి పర్సన్ ఇంచార్జ్ శ్రీ జెనిగల అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్ హాజరై జెండా ఆవిష్కరించారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫ్.సి.స్ -ఉప్పరపల్లి పర్సన్ ఇంచార్జ్ జెనిగల అనిల్ కుమార్ మాట్లాడుతూ ముదిరాజులను రాష్ట్ర ప్రభుత్వం బి.సి-డి నుండి బి.సి-ఎ లోకి మార్చాలని, మరియు గౌడ కులస్తులకు,నేతన్నలకు 50 సంవత్సరాలకు ఇస్తున్న వృద్ధాప్య పెన్షన్లను ముదిరాజులకు కూడా 50




సంవత్సరాలకే ఇవ్వాలని, అలాగే ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ కు 1000 కోట్లు నిధులు కేటాయించి ముదిరాజుల అభ్యున్నతికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ గారు, మరియు మాజీ సర్పంచ్ ఎలబోయిన సారయ్య , బోనగిరి ఉప్పలయ్య, అంకిరెడ్డి యాకయ్య, అరిగే విజేందర్, శాగంటి శ్రీనివాస్, జెనిగల చంద్రయ్య, శాగంటి రాములు, బోనగిరి వీరయ్య , నూకల వెంకన్న మరియు ఉప్పరపల్లి ముదిరాజ్ సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు.

# గట్టికల్ లో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

**ముక్య అతిదిగా పాల్గొన్న మత్స్యకారుల పరిశ్రమ సంఘం జిల్లా డైరెక్టర్ చెవ్వు కాశీనాథం**



రాయపర్తి,నవంబర్ 21, తరంగాలు: రాయపర్తి మండలం గట్టికల్ గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం మరియు ముధిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముధిరాజ్ సంఘం అధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముధిరాజ్ సంఘం
జిల్లా డైరెక్టర్ చెవ్వు కాశీనాథం మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం బీసీడీ నుండి బీసీ ఎ లోకి మార్చాలని మరియు గౌడ కులస్తులకు నేతన్న లకు యాభై సంవత్సరాలకు ఇస్తున్న వృద్యాప్య పెన్షన్లను ముధిరాజ్ లకు కూడా యాభై సంవత్సరాలకే ఇవ్వాలన్నారు. అదేవిధంగా ముధిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కోఆపరేటివ్ వెయ్యి కోట్ల నిధులు కేటాయించి ముధిరాజ్ అభ్యున్నతికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# పిఎసిఎస్ పదవిని పొడిగిస్తూ ఉత్తర్వులు..

**హర్ష వ్యక్తం చేస్తున్న పిఎసిఎస్ బాధ్యులు**



కేసముద్రం మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 21, తరంగాలు :కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్రం విలేజ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం 14 సెప్టెంబర్ 2025 న డిసిఓ రద్దు చేయడం జరిగింది. ఈ మేరకు పాలకవర్గం హైకోర్టు నందు కేసు వేయగా కోర్టు డైరెక్షన్ ప్రకారం ఈ నెల 19 న పాలకవర్గాన్ని పునరుద్ధరిస్తూ డిసిఓ జీవో జారీ చేయడం పట్ల సొసైటీ చైర్మన్ వైస్ చైర్మన్ దీకొండ వెంకన్న అంబాటి మహేందర్ రెడ్డి లు హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎసిఎస్ పాలకవర్గం 2020 ఫిబ్రవరిలో ఎన్నిక అయిన సొసైటీ అద్దె భవనం నందు పాలకం కూర్చోవడానికి నాలుగు కుర్చీలు లేనటువంటి పరిస్థితి మా పాలకవర్గం ఏర్పాటయిన తర్వాత 30 సంవత్సరాల క్రితం కేసముద్రం విలేజ్లో

# మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పీగా డా.శబరిష్,

మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్. 21,తరంగాలు:మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పీగా డాక్టర్ శబరిష్ నియమితులయ్యారు. ఇక్కడ ఇంతకాలం ఎస్పీగా విధులు నిర్వహించిన సుధీర్ రామ్నాథ్ కేకన్ ములుగు జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. ములుగు జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శబరిష్ ను మహబూబాబాద్ ఎస్పీగా బదిలీ చేశారు.



# నవజాత శిశువుల సంరక్షణ పైన తల్లులకు అవగాహన కల్పించాలి డాక్టర్ రవి రాథోడ్



మహబూబాబాద్,నవంబర్.21, తరంగాలు:భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆద్వర్యం లో నవంబర్ 15 నుండి 21 వరకు నవజాత శిశువుల ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను ఒక ముఖ్యమైన ప్రాధాన్యత అంశంగా బలోపేతం చేయడానికి అత్యున్నత స్థాయిలో దాని నిబద్ధతను పునరుద్ఘాటించడానికి జాతీయ నవజాత శిశువుల వారోత్సవాన్ని నిర్వహిస్తోందని జిల్లా వైద్య ఆరోగ్య
శాకాధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. శుక్రవారం జిల్లా జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్ నందు జరిగిన జాతీయ నవజాత శిశువుల వారోత్సవాల ముగింపు సమావేశమునకు ఆయన ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడుతూ నవజాత శిశువులను ఎప్పుడు వెచ్చగా వుండేలా చూడాలని దీని కొరకు కంగారూ మదర్ కేర్ పద్ధతి అవలంభించాలని, శిశువులకు క్రమం తప్పకుండ టీకాలు ఇప్పించాలని ఆయన తెలిపారు

# వర్ధన్నపేటలో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 21,తరంగాలు : ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వేడుకలను వర్ధన్నపేట మండల అధ్యక్షుడు పిట్టల భాస్కర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రం ఫిరంగిగడ్డలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మత్స్యకారుల పతాక ఆవిష్కరణను వర్ధన్నపేట మత్స్య శాఖ అధ్యక్షుడు భూమా సుధాకర్ ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య ముఖ్య అతిథిలుగా హాజరై, మాట్లాడుతూ... తెలంగాణ ముదిరాజ్ మహాసభను డాక్టర్ బండా ప్రకాశ్ ముదిరాజ్ వ్యవస్థాపించి నేటికి 11 సంవత్సరాలు పూర్తయ్యాయని అన్నారు. దీని ద్వారా మత్యకారుల ఎన్నో సమస్యలను, హక్కులను సాధించుకోవడం జరిగిందని అన్నారు. మనం ఐక్యతతో మనజాతి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల అధ్యక్షుడు పిట్టల భాస్కర్ ముదిరాజ్ మాట్లాడుతూ.... ఫిరంగిగడ్డ నుండి మస్త్యకారులు బైక్ ర్యాలీతో వెళ్ళి, ఇటీవల కాలంలో వచ్చిన మొంతా తుఫాన్ వల్ల ఏర్పడిన అకాల వర్షాల అన్ని గ్రామాల్లోనీ చెరువులలో మత్స్యకారులు పోసిన



చేప పిల్లలు వరదలో కొట్టుకుపోయాయి. మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారనీ అన్నారు. అందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి, మత్స్యకారులకు న్యాయం చేయాలని వర్ధన్నపేట ఎమ్మార్వో విజయసాగర్ కు వినతి అందించారు. అలాగే ప్రభుత్వం మత్స్యకారులకు అందించే ఉచిత చేపపిల్లలను సకాలంలో అందించాలని, చేపపిల్లలకు బదులు నగదు బదిలీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు సంగినేని బీమ్ రాజ్, మండల ఉపాధ్యక్షుడు నారెల్లి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి పొన్నం స్వామి, మండల యూత్ అధ్యక్షుడు కుక్కల రాకేష్, ప్రధాన కార్యదర్శి ముద్రబోయిన రాజు, కార్యదర్శి బోనాల హరీష్, మైస సురేష్, గబ్బట సహదేవ్, వివిధ గ్రామాల మత్స్యశాఖ






అధ్యక్షులు సుంకరి స్వామి, భూమా సుధాకర్, బచ్చల వీరస్వామి, భాషబోయిన సంపత్, కత్తి యాకయ్య, కులపెద్దలు భూమా శ్రీను, ఎద్దు వెంకటేశ్వర్లు, మట్టపల్లి సుభాష్, పిట్టల కుమారస్వామి, సంఘ సభ్యులు బచ్చల స్వామి, నిమ్మనబోయిన సదానందం, రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# చేపల పెంపకం ద్వారా మత్స్యకారుల అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే డా మురళీ నాయక్...




మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్.21, తరంగాలు:మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కంబాల చెరువులో నాయకులతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేపలు వ్యాపారం ద్వారా మత్స్యకారులు వ్యాపారులుగా ఎదగాలని తెలిపారు. మొబైల్ వాహనాలు ద్వారా చేపల విక్రయానికి వాహనాలు మంజూరు చేసామని తెలిపారు. మత్స్య సంపద అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం 123 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 50 శాతం మాత్రమే చిన్న చేప పిల్లలలో పంపిణీ చేసిందని, ప్రజాపాలనలో 100% నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేశామన్నారు. మత్సకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని సూచించారు.

# మౌన నేస్తాలు



భగ భగ మండుటెండలో జడువక మనకు
చల్లని నీడతో స్వాగతమిచ్చె చెట్లు మన
చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని
తెలుసుకోనిమొక్కలను నాటు నాటించు
బడిపిల్లలకు బెంచిలై,బడిపంతులకు
కుర్చీలైప్రేమతో వారిని బరువనక మోసే
చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు
అనితెలుసుకోని, మొక్కలను నాటు,
నాటించు
వృద్ధాప్యములో పెద్దకొడుకువోలే చేతికర్రై
సేవలందించే చెట్లు మన చుట్టూ ఉన్న
మౌన నేస్తాలు అని తెలుసుకోని,
మొక్కలను నాటు నాటించు
దివ్య ఔషధాలు అందించి మహమ్మా రిజబ్బులను నయం చేసే చెట్లు మన
చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని మొక్కలను నాటు నాటించు
విందు వినోదాల్లో మధుర ఫలాలు అందించి
నీకు పేరు ప్ఖ్యా తలు తీసుకవచ్చే చెట్లు మన చుట్టూ ఉన్న మౌన నేస్తాలు అని
తెలుసుకోని మొక్కలను నాటు నాటించు
సకాలంలో వర్షాలు అందించి రైతన్నల పాలిట
కల్పవృక్షమైనిలిచే చెట్లు మన చుట్టూ ఉన్న
మౌన నేస్తాలు అని తెలుసుకోని
మొక్కలను నాటు నాటించు
మన పుట్టుక నుండిగిట్టేవరకు కష్టసుఖాల్లో పాలుపంచుకుంటు మన
మనుగడకు
జీవనాధారం నిలిచే చెట్లు మన చుట్టూ
ఉన్న మౌన నేస్తాలు అని తెలుసుకోని
మొక్కలను నాటు నాటించు

రచన మంజుల పత్తిపాటి
మాజీ డైరెక్టర్
ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218

# విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,నవంబర్. 21, తరంగాలు:జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జెడ్. పి. యస్. యస్ కేసముద్రం( స్టే) ఆవరణ లో మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మండల ఎస్సై క్రాంతికిరణ్,మరో ఎస్సై నరేష్,ఎంఈఓ యాదగిరి పాల్గొన్నారు., ఈనాటి ఈ టెస్ట్ లో ప్రభుత్వ పాఠశాల నుండి మొదటి బహుమతి ని జెడ్. పి యస్. యస్ కేసముద్రం (స్టే) కు చెందిన బి. శ్రీకాంత్, యం నితీష్, యండి.ఆఫ్రా, ప్రయివేటు పాఠశాల నుండి మొదటి బహుమతి ని శ్రీ వివేకవర్ధిని పాఠశాలకు చెందిన ఆర్. రఘువీర్, జి. శ్రీవిద్య, బి. ఓమ్ సాయి, మరియు రెసిడెన్షియల్ పాఠశాలల నుండి మొదటి బహుమతిని కే. జి. బి. వి కేసముద్రం పాఠశాల నుండి బి. నిఖిత. డి. ధరణి, సిహెచ్. రమ్య పొందారు. వీరందరూ జిల్లా స్థాయి కి ఎంపిక అయ్యారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు చిత్ర యా కాంతం గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించుటకు ఇలాంటి టెస్ట్ ల్లో విద్యార్థులు పాలుపంచుకోవాలని అన్నారు. దానితో పాటు జన విజ్ఞాన వేదిక సైన్స్ ను వివరిస్తూ, మూఢనమ్మకాలపై నిరంతరం పోరాటం చేస్తున్న దని అన్నారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు కేసముద్రం స్టే పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజు ,మండలజనరల్ సెక్రటరీ బండారు నరేందర్ ,గౌరవ అధ్యక్షులు గనె యాదగిరి,జిల్లా చెకుముకి కన్వీనర్ సురేష్, చెకుముకి మండల కన్వీనర్ నర్సింహారాజు, మండల కోశాధికారి మోహనకృష్ణ, శ్రీనివాస్,మురళి,రాధిక,హుస్సేన్ ,మానస, యాకన్న, గోపీక్రిష్ణ, బిక్షపతి, వివిధ పాఠశాల ల గైడ్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్



తొర్రూరు నవంబర్ 21 తరంగాలు...
యతి రాజారావు పార్క్ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ కు ఇచ్చారు కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి నా వాకర్స్ యతి రాజారావు పార్కులోని జిమ్ లోనే కొన్ని పరికరాలు టాయిలెట్స్ పాడైపోయి ఉన్నాయి వాటిని తొందరగా రిపేర్ చేయించి వాకర్స్కు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు రు కమిషనర్ను కలిసిన వారిలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి రవీందర్ కార్యదర్శి ఎక్కడి నాగిరెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ కావటి మంగమ్మ సలహాదారులు బోడ బాలాజీ రాయిశెట్టి వెంకన్న సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి సోమ రాములు మూఢం సోమనర్సయ్య తాళ్లపల్లి బిక్షపతి నరేడ్ల రాము తదితరులు పాల్గొన్నారు

# విలేకర్‌పై తప్పుడు ఆరోపణలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు




తొర్రూర్ నవంబర్ 21 తరంగాలు
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో ముగ్గురు అన్నదమ్ముల మధ్య జరిగిన పంచాయతీ వ్యవహారంలో తాను ఎలాంటి జోక్యం చేసుకోలేదని, తనపై ?5,000 అడిగాడనే తప్పుడు ఆరోపణలు పూర్తిగా అసత్యమని పేర్కొంటూ రిపోర్టర్ వి,మహేష్ అధికారికంగా ఫిర్యాదు చేసిన ఘటన చోటుచేసుకుంది.మంగళపల్లి ప్రసాద్ యాకాంత లు విలేకర్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలలో అవమాన పరుస్తూ విలేఖరి పేరును దుర్వినియోగం చేస్తున్నాడని భావించి, సంబంధిత ఆధారాలతో తొర్రూరు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించినట్లు మహేష్ తెలిపారు.విలేకర్లను లక్ష్యంగా చేసుకుని ఇలా తప్పుడు ఆరోపణలు చేయడం తీవ్రంగా తప్పు అని, నిజాలు బయటకు రావడానికి పోలీస్ వ్యవస్థ సరైన దర్యాప్తు చేయాలని మహేష్ డిమాండ్ చేశారు.పత్రికారంగం ప్రజల కోసం పనిచేసే రంగమని, విలేకర్లపై ఇలా అవాస్తవ ఆరోపణలు చేయడం పత్రికార అభ్యున్నతికి ముప్పు అని స్థానిక పాత్రికేయ సంఘాలు ఐక్యంగా స్పందిస్తున్నాయి.పోలీసులు ఈ ఫిర్యాదును నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

# సైన్స్‌పై ఆసక్తి పెంచడానికే చెకుముకి పోటీలు

- **మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో జడ్.పి.హెచ్.ఎస్ ల్యాబర్తి పాఠశాల మొదటి స్థానం**
- **జిల్లా,రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు ప్రతిభ చూపాలి**
- **ప్రధానోపాధ్యాయురాలు శైలజ**

వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 21,తరంగాలు :విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు సైన్స్‌పై ఆసక్తిని పెంచడానికి చెకుముకి సైన్స్ పోటీలు దోహదం చేస్తాయని ప్రధానోపాధ్యాయురాలు శైలజ అన్నారు. వర్ధన్నపేట మండలం ల్యాబర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులు సంకినేని చరణ్, సంకినేని జయచంద్ర, బొల్లం రామ్ చరణ్ లకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయి మొదటి స్థానం వచ్చిందని వీరు త్వరలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కి హాజరు కానున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ,సైన్సు ఉపాధ్యాయులు




వేణు కుమార్, నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న అందవిశ్వాసాలను, మూఢనమ్మకాలను తొలగించి సైన్స్ పట్ల అవగాహన కలిగించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. విద్యార్థులు జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని మొదటి స్థానం పొందిన విద్యార్థులను అభినందించి శుభాశీస్సులు తెలిపారు.

సంపాదకీయం

## నక్సల్స్ ఏరివేతే కాదు... గిరిజనుల అభివృద్ది ముఖ్యం !

కార్పొరేట్ల కన్ను అటవీ ప్రాంతాలపైన, కొండల కింద ఉన్న గనుల పైన పడటంతో గిరిజనులను అక్కడి నుండి వెళ్లగొట్టడానికి వివిధ పేర్లతో కుట్రలు జరుగుతున్నాయన్నది లెఫ్ట్ పార్టీల వాదనగా ఉంది. ఇది ఎంత వరకు నిజయమో తెలియాలి. ఇదే నిజమైతే దీనికి ప్రజాస్వామ్య పద్దతిలో లెఫ్ట్ నేతలు కూడా పోరాటం చేపట్టాలి. ప్రజలను సమీకరించాలి. అడవులను నాశనం చేసేవారు ఎంతటి వారైనా నిలదీయాల్సిందే. అటవీ హక్కులను తిరస్కరిస్తున్నట్లుగా గుర్తిస్తే అందుకు ప్రజా ఉద్యమాలను నిర్వహించాలి. గిరిజనులతో నామమాత్రంగా కూడా చర్చించకుండానే పలు ప్రాజెక్టులను వారి నివాస ప్రాంతాల్లో చేపడుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. చట్ట ప్రకారం తప్పనిసరైన గ్రామసభలనుసైతం దాటవేస్తున్నారు. ఈ తరహా సర్కారీ దమనకాండపై అసంతృప్తిని, నిరసనను వ్యక్తం చేయడానికి కూడా అవకాశం ఇవ్వకుండా ఉక్కుపాదం మోపుతున్నారని అంటున్నారు. లెఫ్ట్ పార్టీలకు ఉద్యమాలు, పోరాటాలు కొత్త కాదు. ఇవే నిజమైతే ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిందే. కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగానే తీవ్ర నిర్బంధ చర్యల ద్వారా మావోయిస్టులపై పై చేయి సాధించవచ్చు. కానీ, అణచివేతకు గురవుతున్న ప్రజానీకపు జీవన పరిస్థితుల్లో మార్పు రాకుంటే వారిలోని అసంతృప్తి మరోరూపం తీసుకోవచ్చు. ఇది ఒక సామాజిక ఆర్థిక సమస్య. క్షేత్రస్థాయిలో అసమానతలు రూపుమాపడమే దీనికి పరిష్కారం కావాలి. అలాగే గిరిజనులను పాలనలో భాగస్వాములను చేయాలి. వారి నివాస ప్రాంతాల్లో అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో నిర్ణయాధికారం వారిదే కావాలి. విద్య, వైద్య సౌకర్యాలతో పాటు, ఉపాధిని పెద్ద ఎత్తున కల్పించాలి. దీంతో అడవుల్లో అన్నల అవసరం రాకపోవచ్చు. మావోయిస్టుల పేరుతోనో, వారి సానుభూతిపరుల పేరుతోనో గిరిజనులపై పోలీసుల వేధింపులను, నిర్బంధాన్ని తక్షణం నిలిపివేయాలి. ఇకపోత నక్సల్స్ ఏరివేత వెనక ఇదే పరమార్థం అని అంటున్నారు. నక్సల్స్ ఏరివేతతో అటవీ సంపద వినాశనాన్ని ముడిపెట్టరాదు. ఇవి రెండు కూడా వేర్వేరు అంశాలు. అందువల్ల మావోయిస్టులు ఏరివేతను అడవుల సంరక్షణతో పోల్చరాదు. అడవులను కార్పోరేట్లకు కట్టిపెడుతున్నారని ఖచ్చితమైన సమచారం ఉంటే ఎవ్వరైనా పోరాడవచ్చు. ఇకపోతే లొంగిపోవడానికి వచ్చిన నక్సల్స్ నేత హిడ్మాను, ఆన భార్య, ఇతర అనుచరులను మట్టుపెట్టారని, క్రెడిట్ దక్కించు కోవడానికే పోలీసులు ఈ పనిచేశారని వస్తున్న వార్తలపై పోలీసులే నిజాలు వెల్లడిస్తారని అనుకుంటే పొరపాటే. ఎందుకంటే ఖాకీ దుస్తులు వేసుకున్న తరవాత వారికి మానవత్వం అన్నది ఉండదు. నక్సలైట్ ఉద్యమంలో ఎందరో పోలీసులు అసువులు బాసారు. ఎందరో క్రూరంగా హత్యకు గురయ్యారు. మందుపాతరలకు బలయ్యారు. ఇవన్నీ వారు తప్పకుండా పరిగణలోకి తీసుకుంటారు. దీనికితోడు ప్రభుత్వం వారికి టార్గెట్లు విధించింది. అందువల్ల చిక్కిన అవకాశాన్ని వదులుకోరు. అందులోనూ నక్సల్స్ విషయంలో అస్సలు ఉండదు. మనం ఇక్కడ రెండు వైపులా ఆలోచన చేయాలి. నక్సల్స్ కూడా తమ ఉద్యమంలో కిరాతకంగా వ్యవహరించారు. చంపడంలో ఆరితేరారు. ఖతం చేయడమే వారి ఉద్యమంగా సాగింది. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. మొత్తంగా నక్సల్స్ ఉద్యమంలో రెండువైపులా ప్రాణనష్టం జరిగింది. అమాయకులను ఎందరినో వారు పొట్టన పెట్టుకున్నారు. నేతలను బలితీసుకున్నారు. దీంతో వారు సాధించిందేమీ లేకపోగా, ఉద్యమం వల్ల దేశానికి తీవ్ర నష్టమే జరిగింది. అందుకే హిడ్మా లొంగిపోవడానికి వచ్చినా పట్టుకుని కాల్చేశారని అంటున్నారు. పోలీసులు అవకాశం కోసం చూస్తారు. అదను చూసి దెబ్బ తీస్తారు. ఇదంతా ఎలా ఉన్నా ఇరువైపులా హింస సరికాదు. నక్సల్స్ కూడా ప్రజల పక్షాన పోరాడడం మాని కేవలం అడవుల్లోనే ఉంటూ హింసాత్మక ఘటనలతో భీతావాహ పరిస్థితులను సృష్టించారు. నిజంగానే ఇప్పటికైనా నక్సల్స్ ఉంటే వారంతా జనజీవన స్రవంతిలోకి రావాలి. ప్రజల పక్షాన సమస్యలపై పోరాడాలి. ఇకపోతే అసలు ఆపరేషన్ కగార్ చేపట్టిందే హిడ్మా కోసమని, ఆయన కోసం డెడ్‌లైన్ కూడా పెట్టారని, ఆ గడువులోపలే పనిపూర్తయిందని మీడియాలో వస్తున్న కథనాలను చూస్తూనే ఉన్నాం. కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కూడా పదేపదే మార్చి అంటూ టార్గెట్ పెడుతూనే ఉన్నారు. అందుకే తాజా రెండు ఎన్‌కౌంటర్లతో ఏం జరిగిందో అర్థం చేసుకోవచ్చు. భయోత్పాతం సృష్టించడమే లక్ష్యంగా జరిగే పోలీసు కనుసన్నల్లో జరిగే ఈ తరహా సంఘటనలు ఎంతమాత్రం సమర్థనీయం కాదని కొందరు అంటున్నారు. నక్స్లకు మద్దతుగా నిలిచిన వారికి ఇది మారణహోమంగానే ఉంటుంది. అదే సందర్భంలో రాజకీయ నేతలను, పోలీసులను నక్సల్స్ అత్యంత కిరాతకంగా హత్య చేసిన పలు సందర్భాల్లో ఇప్పుడు విమర్శలు చేస్తున్నవారు ఏనాడూ స్పందించలేదు. నక్సల్స్‌కు భయపడి వీరంతా మిన్నకున్నారు. నిజానికి ఇటువంటి అప్రజాస్వామిక, హింసాత్మక విధానాలను ఎవరు అవలంబించినా ఖండించాల్సిందే. ఇకపోతే మరో నక్సల్ నాయకుడు తిప్పిరి తిరుపతి పోలీసుల అదుపులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే నిజమైతే పోలీసులు అదుపులోకి తీసుకున్న వారందరినీ తక్షణం న్యాయస్థానాల ముందు హాజరుపర్చాలి. ఇకపోతే రెండు రోజులుగా రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా వరుసగా జరుగుతున్న మావోయిస్టుల ఎన్‌కౌంటర్లు, అరెస్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక కుదుపు కుదిపాయి. ఎందుకంటే ఇటీవలి కాలంలో ఎపిలో నక్సల్స్‌ఉన్న జాడలేదు. అందుకే ఈ ఎన్‌కౌంటర్లపై సహజంగానే అనుమానాలు రవాడం సహజం. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీప్రాంతంలో మంగళవారం ఉదయం జరిగిన పోలీసు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా, ఆయన భార్య రాజక్కతో సహా ఆరుగురు మరణించారు. ఈ సంఘటన రేపిన కలకలం చల్లారకముందే, 24 గంటలలోపే బుధవారం ఉదయం దాదాపు అదే ప్రాంతంలో జరిగిన మరో ఘటనలో ఏడుగురు మావో యిస్టులు ప్రాణాలు నేలకొరిగారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వమే మావోయిస్టుల నిర్మూలన కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే.

# అంతరిక్ష ప్రయాణమే సులువు


## బెంగళూరు రోడ్లు, ట్రాఫిక్‌పై శుభాంశు శుక్లా వ్యాఖ్యలు- వైరల్‌లగా మారి నెట్టింటో పెద్ద ఎత్తు చర్చ



బెంగళూరు,నవంబర్21: బెంగళూరులో రోడ్ల దుస్థితి , ట్రాఫిక్ సమస్యలపై విమర్శల వర్షం కొనసాగుతూనే ఉన్నది. బయోకాన్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ వంటి ప్రముఖులు కూడా ఈ సమస్యలను లేవనెత్తారు. ఇక ఆన్‌లైన్ ట్రక్కింగ్ స్టార్టప్ బ్లాక్‌బక్ సీఈవో రాజేశ్ యాబాజీ ఏకంగా తమ ఆఫీస్‌ను బెంగళూరు నుంచి మార్చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో వ్యోమగామి శుభాన్షు శుక్లా కూడా చేరారు. అంతరిక్షంలో ప్రయాణించ డమే తేలిక..అంటూ బెంగళూరు ట్రాఫిక్‌పై వ్యోమగామి శుభాన్షు శుక్లా కామెంట్ చేశారు. అంతరిక్షయానంపై తాను చేసే ప్రసంగ సమయంతో పోలిస్తే బెంగళూరు రహదారులపై ప్రయాణం మూడు రెట్లు అధికమని వ్యోమగామి శుభాన్షు శుక్లా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారయి. గురువారం బెంగళూరు టెక్నాలజీ సమ్మిట్ లో 'ఫ్యూచర్ మేకర్స్ కాంక్లేవ్'కు హాజరయ్యే క్రమంలో మారతహల్లి నుంచి మూడు గంటలపాటు ప్రయాణం చేయాల్సి వచ్చిందని శుక్లా పేర్కొన్నారు. ఇందులో మూడో వంతు సమయంలోనే తాను ప్రసంగాన్ని పూర్తి చేశానన్నారు. గత జూన్‌లో 'యాగ్జియం మిషన్' ద్వారా చేపట్టిన అంతరిక్ష ప్రయాణంపై ఆయన మాట్లాడుతూ అంతరిక్షంలో అడుగుపెట్టాక మన గుండెపై మోటారు వాహనం ప్రయాణించినట్లు ఉంటుందన్నారు. అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు కనీసం వారం రోజులు పడుతుందని వివరించారు. భూమికి వచ్చాక రెండు వారాలపాటు మన శరీరం అదుపు తప్పే ఉంటుందని తన అనుభవాన్ని వివరించారు. ఈ ప్రయాణం భారతీయ అంతరిక్ష విజయానికి ప్రతీక అని తెలిశాక గర్వంగా ఉందన్నారు. మనకు, మన అంతరిక్ష ప్రగతికి హద్దుల్లేవని ప్రకటించారు. అంతరిక్షం నుంచి భారతదేశం ఎలా కనపడుతుందో శుభాన్షు వీడియో రూపంలో చూపారు. ఈ సందర్భంగా ఆయన బెంగళూరు రోడ్లు, ట్రాఫిక్ సమస్యపైనా చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. దేశ ఐటీ రాజధానిలో జరిగిన బెంగళూరు టెక్నాలజీ సమ్మిట్ లో 'ఫ్యూచర్ మేకర్స్ కాంక్లేవ్'కు శుభాన్షు శుక్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు తాను మారతహల్లి నుంచి ఎగ్జిబిషన్ సెంటర్‌కు మూడు గంటలు ప్రయాణం చేయాల్సి వచ్చింది. ఇందులో మూడో వంతు సమయంలో నే తాను ప్రసంగాన్ని పూర్తి చేశానంటూ వ్యాఖ్యానించారు. మారతహల్లి నుంచి బీఈఎస్ వేదిక అయిన బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు మధ్య 34 కిలోమీటర్ల దూరం ఉంటుంది. సాధారణంగా ఒక గంటలో ప్రయాణించవచ్చు.

## భాహక్కుల కమిటీ ముందు రావాల్సిందే

### జగన్ మీడయాకు మాజీ స్పీకర్ యనమల సూచన



అమరావతి,నవంబర్21 సభాహక్కుల కమిటీకి జగన్ మీడియా ఎందుకు భయపడుతోందని తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ప్రశ్నించారు. తప్పుడు వార్తలు రాసి.. ఇప్పుడు ప్రొసీడింగ్స్‌ను అడ్డుకుంటారా అని ప్రశ్నించారు. సాక్షిలో తప్పుడు వార్తలపై అసెంబ్లీకి వచ్చి వివరణ ఇవ్వొచ్చన్నారు. ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతుల పేరుతో రూ.కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారంటూ శాసనసభ, సభాపతిని చులకన చేసేలా సాక్షిలో కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఇకపోతే గురువారం హైదరాబాద్‌లో నాంపల్లి సీబీఐ కోర్టుకు హాజరయ్యే సమయంలో జగన్ బలప్రదర్శన చేసిన తీరును కూడా యనమల తప్పుబట్టారు. కోర్టుకు హాజరు కావాలంటే, నేరస్థుడిగా ఆరోపించబడిన వ్యక్తి ప్రజలకు ఇబ్బంది కలిగించాల్సిన అవసరం లేదు. ఆయన చర్యలు న్యాయస్థానాన్ని బెదిరించేలా ఉన్నాయి. 2029లో జగన్ అధికారం చేపట్టి ప్రజల ఆస్తులను దోచుకుంటాడు అన్నట్లుగా ఆయన అనుచరుల నినాదాలు ఉన్నాయని యనమల అన్నారు.

## మద్యం కుంభకోణంలో రిమాండ్ పొడిగింపు




అమరావతి,నవంబర్21 ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితుల రిమాండ్ ముగియడంతో అధికారులు వారిని విజయవాడ జిల్లా జైలు నుంచి ఏసీబీ కోర్టుకు తరలించారు. రాజ్ కెసిరెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, అనిల్ చోక్రా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు, బూనేటి చాణక్యను జిల్లా జైలు నుంచి న్యాయస్థానానికి తీసుకువచ్చారు. గుంటూరు జైలు నుంచి మరో ఇద్దరు నిందితులు నవీన్ కృష్ణ, బాలాజీ కుమార్ యాదవ్‌ను హాజరుపరిచారు. ఈక్రమంలో ఏపీ మద్యం కేసు నిందితులకు న్యాయస్థానం డిసెంబర్ 5 వరకు రిమాండ్ పొడిగించింది. డిఫాల్ట్ బెయిల్ పొందిన నిందితులు మినహా మిగతా వారికి రిమాండ్ పొడిగించింది.

# గవర్నర్లకు గడువు ఉండాల్సిందే

- అవసరమైతే రాజ్యాంగ సవరణ చేయాలి
- సుప్రీం తీర్పుపై తమిళనాడు సిఎం స్టాలన్ వ్యాఖ్య




చెన్నై,నవంబర్21 శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి,గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని సుప్రీం కోర్టు స్పష్టం చేయడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. బిల్లులపై నిర్ణయం తీసుకునేలా గవర్నర్లకు గడువు విధించే విధంగా రాజ్యాంగంలో సవరణలు తెచ్చేవరకు తమ పోరాటం ఆపబోమని వెల్లడించారు.ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన అభిప్రాయం.. ఏప్రిల్ 8 నాటి తీర్పును (తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్) ప్రభావితం చేయలేదు. వాస్తవానికి ఎన్నికైన ప్రభుత్వం డ్రైవర్ సీటులో ఉండాలని, రాష్ట్రంలో రెండు పాలక వర్గాలు ఉండకూడదని సుప్రీం తీర్పు పునరుద్ఘాటించింది. బిల్లులను పక్కన పడేసేలా వీటో అధికారం చూపే అవకాశం గవర్నర్లకు ఉండదు. బిల్లులను నిలిపివేసే అధికారం వారికి లేదు. రాష్ట్ర హక్కులు, సమాఖ్యవాదం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడు గవర్నర్ బిల్లులను నిరవధికంగా నిలిపివేయడాన్ని సవాల్‌చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం ఏప్రిల్ 8న నిర్ణయం వెలువరించింది. ఆ తీర్పు రాష్ట్రపతి, గవర్నర్ అధికారాల్లో జోక్యం చేసుకున్నట్లుగా ఉండటంతో మే 13న ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము 14 ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. ఈ నేపథ్యంలోనే సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం గురువారం కీలక తీర్పు వెలువరించింది. బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని రాజ్యాంగ ధర్మాసనం తెలిపింది. అయితే తమ వద్దకు వచ్చిన బిల్లులను గవర్నర్లు అకారణంగా, నిరవధికంగా నిలిపివేయడం తగదని, సహేతుక సమయంలోగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. అందుకు రాజ్యాంగ సవరణ అవసరమని ఇప్పుడు సిఎం స్టాలిన్ అభిప్రాయపడ్డారు.

# మావోలు అద్దెకున్న ఇళ్ల పరిశీలన



- కేబుల్ పనికోసం వచ్చినట్లుగా గుర్తింపు
-ఆరా తీసిన స్థానిక పోలీసులు

ఏలూరు,నవంబర్21: ఏలూరులో మావోయిస్టుల అరెస్టు నేపథ్యంలో వారు నివసించిన ఇంటి పరిసర ప్రాంతంలోని స్థానికులను పోలీసులు విచారించారు. ఈ సందర్భంగా పలు కీలకాంశాలు వెలుగులోకి వచ్చాయి. వీరంతా కేబుల్ పని చేస్తామంటూ ఇల్లు అద్దెకు దిగారు. నెలకు రూ. 10 వేలు చొప్పున అద్దె చెల్లిస్తామంటూ ఆ ఇంట్లోకి మావోయిస్టులు దిగారు. ఆ ఇంట్లో భారీగా మనుషులు ఉన్నా..

వారిలో ఇద్దరు మాత్రమే బయటకు వచ్చి.. ఆహారం తీసుకువచ్చే వారని స్థానికులు వెల్లడించారు. మిగిలిన వారంతా ఇంట్లోనే ఉండేవారని చెప్పారు. అక్టోబర్ 26వ తేదీన మావోయిస్టులు ఇల్లు అద్దెకు తీసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇంటి యజమానిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మావోయిస్టులు ఇల్లు వెతుక్కుంటూ స్వయంగా వారే వచ్చారా? లేకుంటే ఎవరైనా మధ్యవర్తిత్వం వహించారా? అలా అయితే ఆ మధ్యవర్తిత్వం వహించిన వాళ్లు ఎవరనే కోణంలో పోలీసులు.. ఆ ఇంటి యజమానిని ప్రశ్నిస్తున్నారు. వంబర్ 18వ తేదీ తెల్లవారుజామున అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంప చోడవరం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు.

అదే రోజు రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని ప్రధాన నగరాలు విజయవాడ, కాకినాడ, ఏలూరుల్లో మొత్తం 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరిచారు. వారికి కోర్టు రిమాండ్ విధించింది. ఈ నేపథ్యంలో పోలీసులు వారి నుంచి కీలక సమాచారాన్ని రాబట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు




# కదంతొక్కిన సూచీలు

ముంబై, నవంబర్ 20: దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. వరుసగా రెండోరోజు గురువారం సూచీలు మరో చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరువయ్యాయి. చమురు, గ్యాస్ రంగ షేర్లతోపాటు పలు ఆర్థిక రంగ షేర్లకు లభించిన మద్దతుకుతోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను కుమ్మరించడం సూచీలకు కలిసొచ్చింది. ఇంట్రాడేలో 600 పాయింట్లకు పైగా పెరిగిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 446.21 పాయింట్లు అందుకొని 85,632.68 పాయింట్ల వద్ద నిలిచింది. దీంతో సూచీ 52 వారాల గరిష్ఠ స్థాయి తాకినట్టు అయింది. మరో సూచీ నిఫ్టీ 52 వారాల గరిష్ఠ స్థాయిని అధిగమించింది. చివరకు 139.50 పాయింట్లు ఎగబాకి 26,192.15 వద్ద స్థిరపడింది.



# రూపాయిపై టార్గెట్ ఏదీ లేదు

న్యూఢిల్లీ, నవంబర్ 20: డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఏ స్థాయిలో ఉండాలన్నదానిపై ఏ లక్ష్యం పెట్టుకోలేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. అలాగే ఫారెక్స్ మార్కెట్‌లో ఇటీవలికాలంలో రూపీ క్షీణతకు కారణం అమెరికా కరెన్సీకున్న డిమాండేనన్నారు. అమెరికాలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై ట్రంప్ సర్కారు విధించిన 50 శాతం సుంకాల నేపథ్యంలో తలెత్తిన వాణిజ్య అనిశ్చిత పరిస్థితులతోనే ఇదంతా అని వివరించారు. గురువారం ఇక్కడ ప్రతిష్ఠాత్మక ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో వీకేఆర్‌వీ రావు స్మారకోపన్యాసాన్ని మల్హోత్రా చేశారు. ఈ సందర్భంగా భారత్‌లో విదేశీ మారకపు నిల్వలు సరిపడా ఉన్నాయని చెప్పారు. కాబట్టి అంతర్జాతీయ పరిణామాలపై ఆందోళన అక్కర్లేదన్నారు. అయినా రూపీ అనేది ఓ ఆర్థిక సాధనమని, డాలర్లకు డిమాండ్ ఉన్నప్పుడు రూపీ విలువ తగ్గడం, రూపాయికి డిమాండ్ పెరిగితే డాలర్ విలువ పడిపోవడం సాధరణమేనని వ్యాఖ్యానించారు.
ఇక వ్యవస్థలో ఆర్థిక సుస్థిరతకే ఆర్బీఐ అత్యంత ప్రాధాన్యతనిస్తుందని స్పష్టం చేశారు. కాగా, ఓ ప్రశ్నకు బదులిస్తూ.. అమెరికాతో భారత్ త్వరలోనే ఓ చక్కని వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. దానివల్ల దేశ కరెంట్ ఖాతా లోటుపై పడుతున్న భారం కూడా తగ్గగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు. ఎగుమతులు, విదేశీ సంస్థాగత పెట్టుబడులు (ఎఫ్ఐఐలు) కరెంట్ ఖాతా లోటు, మూలధన లభ్యతల్ని ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ అమెరికాతో ట్రేడ్ డీల్ ఈ సమస్యలన్నింటికి పరిష్కారం కాగలదని మల్హోత్రా గట్టి నమ్మకాన్ని ప్రదర్శించారు.
అంతర్జాతీయ స్థాయికి మరిన్ని బ్యాంకులు
అంతర్జాతీయంగా ఉన్న టాప్-100 బ్యాంకుల జాబితాలో భారత్ నుంచి త్వరలోనే మరిన్ని చేరగలవని ఆర్బీఐ చీఫ్ మల్హోత్రా ధీమా కనబర్చారు. వీకేఆర్‌వీ రావు స్మారకోపన్యాసం అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలోని అనేక ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు వేగంగా వృద్ధి చెందుతున్నాయని చెప్పారు. ఈ క్రమంలోనే త్వరలోనే టాప్-100 గ్లోబల్ బ్యాంక్స్‌లో



భారత్‌కు చెందిన బ్యాంకుల పేర్లు మరిన్ని ఉంటాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ (43వ స్థానం), ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ (73వ స్థానం) మాత్రమే టాప్-100లో ఉన్నాయి. అయితే ఈ ఏడాది మార్చి ఆఖరుతో ముగిసిన గత ఆర్థిక సంవత్సరం (2024-25) ప్రభుత్వ బ్యాంకులన్నింటి లాభం రికార్డు స్థాయిలో రూ.1.78 లక్షల కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2023-24)తో పోల్చితే ఇది 26 శాతం ఎక్కువ. మొత్తం 12 ప్రభుత్వ బ్యాంకుల లాభం నాడు రూ.1.41 లక్షల కోట్లుగా ఉన్నది.

# హైదరాబాద్‌లో సోనోకో ఆఫీస్




హైదరాబాద్, నవంబర్ 20: అమెరికాకు చెందిన మరో టెక్నాలజీ దిగ్గజం తెలంగాణలో అడుగపెట్టింది. తాజాగా సోనోకో ప్రొడక్ట్స్ కంపెనీ నూతన కార్యాలయాన్ని తెరిచింది. ఈ సందర్భంగా కంపెనీ ప్రెసిడెంట్, సీఈవో హొవార్డ్ కూకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో పెట్టుబడులు నిరంతరంగా కొనసాగించనున్నట్టు, ఇక్కడ ప్రతిభ కలిగిన ఐటీ ఉద్యోగులు అత్యధికంగా లభించడంతోపాటు ఇన్నోవేషన్ కేంద్రంగా ఈ కార్యాలయాన్ని తీర్చిదిద్దనున్నట్టు చెప్పారు.
ప్రస్తుతం ఈ సెంటర్ 145 మంది ప్రొఫెషనల్స్ విధులు నిర్వహిస్తుండగా, భవిష్యత్తులో ఈ సంఖ్యను భారీగా పెంచుకునే అవకాశం ఉందన్నారు. అంతర్జాతీయ టెక్నాలజీ కార్యకలాపాల్లో హైదరాబాద్ సెంటర్ కీలక పాత్ర పోషించనున్నదన్నారు.

# ఎప్పుడూ అలసటగా అనిపిస్తుందా?



ఆధునిక జీవితంలో ఒత్తిడి, మానసిక అలసట ఎక్కువ కావడానికి కొన్ని ముఖ్య కారణాలు ఉన్నాయి. బిజీ జీవనశైలి, ఆర్థిక ఇబ్బందులు, ఉద్యోగ ఒత్తిళ్లు, సామాజిక అభద్రత ఇవన్నీ మనిషిని ఒత్తిడికి గురిచేస్తాయి. నిరంతర ఒత్తిడి శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. చివరికి అలసటకు దారితీస్తుంది. కొంతమందికి తగినంత నిద్రపోయిన తర్వాత అలసట తీరుతుంది. కానీ, మరికొందరూ ఎంత నిద్ర పోయినా ఎప్పుడూ అలసిపో యినట్లుగానే ఉంటారు. ఈ సమస్య అనేక ఇతర కారణాల వల్ల కూడా సంభవించవచ్చు. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాలను ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..
ఇనుము లోపంమన శరీరం ఇనుము లోపంతో ఉన్నప్పుడు, హిమోగ్లోబిన్ ఉత్పత్తి కూడా తగ్గుతుంది. ఇది అన్ని శరీర కణాలకు ఆక్సిజన్ సరఫరా సరిగా లేకపోవడం వల్ల మనం అలసిపోయినట్లు అనిపిస్తుంది.
డీహైడ్రేషన్
శరీరంలో శక్తి తగ్గిపోయినప్పుడు అలసిపోయినట్లు అనిపిస్తుంది. డీహైడ్రేషన్ ఒక ప్రధాన కారణం. శరీరంలో రక్త ప్రసరణ, ఎలక్ట్రోలైట్ల కదలికకు నీరు చాలా అవసరం. నీరు లేకపోవడం వల్ల అలసట, తలనొప్పి వస్తుంది. అందువల్ల, మనం తగినంత నీరు తాగాలి.

ఒత్తిడి

అలసట, చిరాకుకు ఒత్తిడి అతిపెద్ద కారణం. ఒత్తిడి పరోక్షంగా మీ మొత్తం శరీరం పనితీరును దెబ్బతీస్తుంది. దీని వలన శరీరం మాత్రమే కాకుండా మీ మనస్సు కూడా ఆందోళన, నిరాశకు గురవుతుంది.

మొబైల్ ఫోన్ వాడకం
ఈ రోజుల్లో, ప్రతి ఒక్కరూ తమ ఆఫీసులో ల్యాప్‌టాప్ లేదా కంప్యూటర్‌లో పని చేస్తారు. మొబైల్ ఫోన్ వాడకం కూడా చాలా సాధారణం. ఈ పరికరాల నుండి వెలువడే నీలి కాంతి మీ మెదడును కూడా విశ్రాంతి లేకుండా చేస్తుంది.

# బాలింతలకు పాలు బాగా పడాలంటే ఇవిగో చిట్కాలు..

అప్పుడే పుట్టిన పిల్లలు నుంచి ఆరు నెలలోపు పిల్లలకు తల్లి పాలు చాలా అవసరం. బాలింతలకు పాలు పుష్కలంగా పడితేనే బిడ్డల పొట్ట నిండేది. కానీ కొంత మంది తల్లులకు పాలు సరిగా పడవు. బిడ్డలకు సరిపడ లేకుంటే.. పోత పాలు పోయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కొన్ని రకాల ఆహారం రోజూ తీసుకుంటే బాలింతల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది. అందుకు చిన్న చిన్న చిట్కాలు పాటించాల్సి ఉంటుంది. తద్వారా పాలు అధికంగా ఉత్పత్తి అయ్యేలా చేసుకోవచ్చు.
%దీతీమ్ఘర్ వీఱశ్రీని%: బాలింతలకు పాలు బాగా పడాలంటే ఇవిగో చిట్కాలు..

అప్పుడే పుట్టిన పిల్లలు నుంచి ఆరు నెలలోపు పిల్లలకు తల్లి పాలు చాలా అవసరం. బాలింతలకు పాలు పుష్కలంగా పడితేనే బిడ్డల పొట్ట నిండేది. కానీ కొంత మంది తల్లులకు పాలు సరిగా పడవు. బిడ్డలకు సరిపడ లేకుంటే.. పోత పాలు పోయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కొన్ని రకాల ఆహారం రోజూ తీసుకుంటే బాలింతల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది. అందుకు చిన్న చిన్న చిట్కాలు పాటించాల్సి ఉంటుంది. తద్వారా పాలు అధికంగా ఉత్పత్తి అయ్యేలా చేసుకోవచ్చు.
మునక్కాయ కూర.. రసం: మునక్కాయ కూరతోపాటు వాటితో రసం చేసుకుని ఆహారంలో తీసుకోవాలి. మనుక్కాయ రసం అంటే.. మునక్కాయలను శుభ్రం చేసి.. వాటిపైన పొట్టు తీసేయాలి. మిగిలిన భాగాలను మిక్సీలో వేసి.. నీళ్లు పోసి రసంగా చేయాలి. అనంతరం వాటిని వడకట్టి అరకప్పు తాగితే చాలా మంచిది. రోజుకోసారి తాగితే పాలు ఉత్పత్తి అయ్యే అవకాశం అధికంగా ఉంటుంది.

సోంపు గింజలు: వీటిలో పాల ఉత్పత్తిని పెంచే గుణాలున్నాయి. సోంపు గింజలను నీళ్లలో మరిగించి.. అనంతరం వడకట్టాలి. ఈ నీటిని తరచూ తాగుతూ ఉంటే పాల ఉత్పత్తి పెరుగుతుంది.

మెంతులు: వీటిలో సైతం పాల ఉత్పత్తిని పెంచే




లక్షణాలున్నాయి. ఒక టీ స్పూను మెంతులను నీటిలో మరిగించి వడకట్టి.. అర గ్లాసు నీటిలో తేనే కలుపుకుని తాగాలి. ఇలా రోజుకు రెండు సార్లు తాగితే మంచింది. శరీరంలో పాలను ఉత్పత్తి చేసే గ్రంధులు ఉత్పత్తి అవుతాయి. మెంతుల్లోని ఫైటూ ఈస్ట్రోజెన్ ఉంటుంది. ఇది పాల ఉత్పత్తిని పెంచుతుంది.

దాల్చిన చెక్క: దీనితో టీ తయారు చేసుకుని తాగినా మంచి ఫలితం ఉంటుంది. చిటికెడు దాల్చిన చెక్క పొడిని వేడి నీళ్లు లేదా పాలల్లో కలుపుకుని తాగినా.. మంచిదే.

వెల్లుల్లి: ఈ రెబ్బల్లో పాల ఉత్పత్తిని పెంచే లక్షణాలు అధికంగా ఉంటాయి. కాబట్టి వెల్లుల్లి రెబ్బలను ఆహారంలో భాగంగా చేసుకోవాలి. వీటిని నేరుగా తినలేని వారు.. కూరల్లో వేసుకుని తీసుకున్నా మంచిదే. పాలు బాగా ఉత్పత్తి అవుతాయి.

బాదం పప్పు: రోజుకు గుప్పెడు బాదం పప్పులను తింటే చాలా మేలు జరుగుతుంది. ఈ పప్పులో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. బాదం పాలు తాగినా మంచిదే.

మటన్: మటన్ కూరలో లాక్టోజెనిక్ లక్షణాలు అధికంగా ఉంటాయి. రోజూ మటన్ కూర తినడం వల్ల బాలింతల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది.

ఆవు లేదా గేదె పాలు: పాలిచ్చే తల్లులు రోజూ ఆవు లేదా గేదె పాలు తాగిన మంచి ఫలితం ఉంటుంది. ఖాళీ పొట్టతో మాత్రం ఉండకూడదు. ఏదో ఒకటి ప్రతి రెండు, మూడు గంటలకోసారి తింటూ ఉండాలి.



# అనుష్కలా అన్ని పాత్రలు చేయగలగాలి

అరుంధతి పాత్ర చాలా ఇష్టం అన్న భాగ్యశ్రీ అరుంధతీ'లో అనుష్క చేసిన తరహా పాత్రలంటే ఇష్టం అని నటి భాగ్యశ్రీ భోర్సే అన్నారు. రామ్ పోతినేని హీరోగా నటించిన 'ఆంధ్రా కింగ్ తాలుకా' చిత్రంలో ఆమె కథానాయికగా నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలోమహేష్ బాబు.పి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 27న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే విలేకర్లతో మాట్లాడారు. నాకోసం ఎలాంటి కథలు రాసిపెట్టి ఉన్నాయో నాకు తెలియదు. వచ్చిన ప్రతి క్యారెక్టర్‌కి వందశాతం న్యాయం చేసేలా పని చేస్తా. వెర్సటైల్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకోవాలని కోరిక. ' అలాంటి పాత్రలు నాకూ వస్తాయని ఆశిస్తున్నా,' అని భాగ్యశ్రీ భోర్సే అన్నారు. సినిమాలో మహాలక్ష్మి క్యారెక్టర్‌లో కనిపిస్తాను. కాలేజ్ గోయింగ్ గర్ల్. సాగర్‌తో ప్రేమలో ఉంటుంది. అంతకుమించి ఇప్పుడు ఎక్కువ క్యారెక్టర్ గురించి రివీల్ చేయకూడదు. కథకు ఈ పాత్ర చాలా ఇంపార్టెంట్.. అదేంటి అనేది తెరపైనే చూడాలి. నా పాత్రను ఆడియన్స్ తప్పకుండా గుర్తుపెట్టుకుంటారు. ఇందులో ప్రేమ కథ చాలా స్వచ్ఛంగా ఉంటుంది. లవ్ స్టోరీ, డైలాగ్స్ చాలా బ్యూటిఫుల్‌గా ఉంటాయి. రామ్‌తో పనిచేయడం అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్. అతని ఎనర్జీకి మ్యాచ్ చేశానని అనుకుంటున్నాను. సినిమా ఓ ఇంపార్టెంట్ సీన్‌ను దర్శకుడు వివరించారు. ఆ సన్నివేశాన్ని నేను ఎలా అనుకుంటున్నానో చేసి చూపిస్తానని దర్శకుడిని రిక్వెస్ట్ చేశా. నేను చేసింది అందరికీ నచ్చింది. అంత క్రియేటివ్ స్పేస్ ఇవ్వడం ఆనందం కలిగించింది. నిర్మాత సంస్థ కూడా అంతే స్పేస్ ఇచ్చింది. కాంప్రమైజ్ కాకుండా సినిమా తీశారు. ఈ సినిమాలో తులసీ, రావు రమేశ్, మురళి శర్మ వంటి అద్భుతమైన ఆర్టిస్ట్‌లతో పని చేశా. వారి నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఉపేంద్రగారితో నాకు ఒక్క సీనే ఉంది. ఆయన వెరీ హంబుల్, ఇక్కడ ప్రేక్షకులు చూపించిన అభిమానానికి ఒక స్టార్‌ని ఇంతగా అభిమానిస్తారా అన్నది ప్రత్యక్షంగా చూశా. చాలా గొప్ప ఎమోషన్ అది.

# ప్రభాస్ అభిమానులకు ఇక పండగే

## 23న రాజాసాబ్ నుంచి పాట విడుదల



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ది రాజా సాబ్' సినిమాకు సంబంధించిన కీలక అప్‌డేట్ విడుదలైంది. హారర్ చిత్రాల దర్శకుడు మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మాస్ ఎంటర్‌టైనర్ 'ది రాజా సాబ్' నుంచి మొట్టమొదటి పాట విడుదల తేదీని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ రెబల్ సాబ్ ను నవంబర్ 23న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, జరీనా వాహేబ్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తుండగా బోమన్ ఇరానీ, సంజయ్ దత్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు.

# భన్సాలీ ప్రొడక్షన్ నుంచి మరో లవ్ స్టోరీ





బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు జీ స్టూడియోస్, భన్సాలీ ప్రొడక్షన్స్ కలిసి ఒక భారీ ప్రాజెక్ట్‌ను నిర్మించబోతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కి 'దో దీవానే షెహర్ మే' అనే టైటిల్‌ను ఖరారు చేయగా.. ఇందులో బాలీవుడ్ నటుడు సిద్దాంత్ చతుర్వేది, మృణాల్ ఠాకూర్ జంటగా నటించబోతున్నారు. లవ్ స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంకి రవి ఉద్యవార్ దర్శకత్వం వహిస్తుండగా.. సంజయ్ లీలా భన్సాలీ, ప్రేరణ సింగ్, ఉమేష్ కుమార్ బన్సాల్, భరత్ కుమార్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి అనౌన్స్‌మెంట్ వీడియోను పంచుకుంది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే మెట్రో లవ్‌స్టోరీగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది.

# వారణాసిలో..రక్తం తాగే సీన్

## ఛిన్నమస్తాదేవి రూపంగా ఊహాగానాలు

దర్శక ధీరుడు రాజమౌళి ఒక సినిమా తెరకెక్కిస్తున్నా డంటే..వడుదలయ్యే వరకు కథపై చర్చిస్తూనే ఉంటారు. తాజాగా ఇప్పుడు వారణాసిపై ఎవరికి వారు తమ ఊహలను జోడించి కథలు అల్లుతున్నారు. జక్కన్న మహేష్ బాబుతో కలిసి వారణాసి సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఈ మధ్యనే ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. అందరిలా వీడియోని రిలీజ్ చేయకుండా సినిమా కథను తెలిపే ప్లేసెస్, షాట్స్ ను చూపించి వారణాసి టైటిల్ ను రిలీజ్ చేశారు.అందులో ఒక్క షాట్ ఇండస్ట్రీ మొత్తాన్ని షేక్ చేసింది. అదే ఒక దేవత షాట్.. ఆ దేవత చాలా భయంకరంగా కనిపిస్తుంది. నగ్నంగా ఉన్న ఆ దేవత ఒక చేతిలో కత్తి.. ఇంకో చేతిలో తన తలను పట్టుకొని.. సంభోగంలో ఉన్న స్త్రీపురుషల మీద కాళ్లు పెట్టి.. తన మెడ నుంచి మూడు రక్తధారల్లో.. రెండు కింద ఉన్న ఇద్దరు ఆడవారు చెరో వైపు తాగుతుండగా.. మూడో రక్తధార.. డైరెక్ట్ గా చేతిలో ఉన్న తల నోట్లోకి వెళ్తున్నట్లు కనిపించింది. దేవతలందరిలో చాలా పవర్ ఫుల్ దేవతగా కొలవబడే ఛిన్నమస్తా దేవినే ఆ షాట్ లో కనిపించే దేవత. ఛిన్నా అంటే ఖండించినా అని అర్థం.. మస్తా అంటే తల.. తన తలను తానే ఖండించుకోవడంతో ఆమెకు ఛిన్నమస్తా దేవి అనే పేరు వచ్చింది. ఇక అలా ఖండించడం వెనుక ఉన్న కథను చాలామంది చాలారకాలుగా చెప్పుకొస్తారు. అందులో ఒకటి.. మందాకినీ నదిలో పార్వతి దేవి స్నానం ఆచరిస్తుండగా ఆ నీటిలో ఉన్న మాయనో ఏమో తెలియదు కానీ దేవికి కామ కోరిక రగులుతూ ఉంటుంది. సమయం కానీ సమయంలో ఇలాంటి కోరిక రావడంతో పార్వతి దేవి కోపోద్రికురాలు అవుతుంది. ఇంకోపక్క తనతో పాటు స్నానం ఆచరిస్తున్న చెలికత్తెలు అయిన డాకిని, వర్ణినిలకు తీవ్ర ఆకలి వేస్తుంటుంది. వారు దేవిని తమకు చాలా ఆకలి వేస్తుందని అడుగుతారు.ఇక అన్నపూర్ణాదేవి అయిన పార్వతి దేవి.. ఆకలి అన్నవారి ఆకలి తీర్చడానికి తనను తానే ఆహారంగా మార్చుకుంది.




# నాస్తిక వాదనలు అర్థం లేనివి




దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఇటీవల తాను దేవుడిపై పెద్దగా నమ్మకం లేదని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. గ్లోబ్ ట్రాటర్ సినిమా ఈవెంట్‌లో ఆయన చేసిన ఈ కామెంట్స్‌పై పలు హిందూ సంఘాలు, బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ వివాదంపై తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రాజమౌళికి మద్దతుగా నిలడడమే కాకుండా విమర్శకులకు గట్టి కౌంటర్ ఇచ్చాడు. రాజమౌళిపై విషం కక్కుతున్న సోకాల్డ్ ధర్మ రక్షకులు తెలుసుకోవాల్సింది ఏంటంటే? భారతదేశంలో నాస్తికుడిగా ఉండటం నేరం కాదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 దేవుడిని విశ్వసించకపోవడాన్ని కూడా రక్షిస్తుంది. అందుకే, మీరు దేవుడిని నమ్ముతున్నామని చెప్పే హక్కు మీకు ఎంత ఉందో, రాజమౌళికి కూడా తనకు దేవుడిపై నమ్మకం లేదని చెప్పే హక్కు అంతే ఉంది. అయితే రాజమౌళి



దేవుడిని నమ్మకపోతే తన సినిమాల్లో దేవుడిని ఎందుకు చూపిస్తున్నాడు? అనేది మూర్ఖపు వాదన. ఆ లెక్కన, గ్యాంగ్‌స్టర్ సినిమా తీయాలంటే దర్శకుడు గ్యాంగ్‌స్టర్‌గా మారాలా? హారర్ సినిమా కోసం దెయ్యంగా మారాలా? అని ఆర్జీవీ విమర్శకులను ప్రశ్నించారు. నిజం చెప్పాలంటే? రాజమౌళి దేవుడిని నమ్మకపోయినా చాలా మంది దేవుడిని నమ్మేవారు కూడా తమ జీవితాల్లో చూడనంత విజయం, సంపద నాస్తికుడైన రాజమౌళికి ఇచ్చాడు.